క్లుప్తంగా

బ్రహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మధిర: మధిర బంజారా కాలనీలోని శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ 16వ వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షురాలు గుర్రం ప్రమీల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రంగా వెంకటేశ్వర్లు, కల్యాణపు పుల్లారావు, గొండేల ముత్తయ్య, పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, తల్లపురెడ్డి నాగిరెడ్డి, కటకం నరసింహారావు, చీదిరాల సత్యనారాయణ, మందడపు రామకృష్ణ, గంగవరపు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులతో కలిసి వేడుకలు



పేదలకు భోజనం, పండ్లు అందిస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు

సత్తుపల్లిరూరల్: కులమతాలకు అతీతంగా అన్ని పండుగ వేడుకలను పేదవారితో కలిసి జరుపుకోవాలని నవచైతన్య ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు గాదె నర్సింహారావు, తోట కిరణ్‌లు తెలిపారు. ఆదివారం విశ్వావసు నూతన తెలుగు సంవత్సర పారంభం సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని పేద వారికి భోజనం, పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బాధ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కల్లూరు: మండల పరిధిలోని పేరువంచ గ్రామానికి చెందిన భారతీయ జనతాపార్టీ కార్యకర్త భీమరాజు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకోగా పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో రూ.20 వేలు ఆదివారం అందించారు. సాయమందించిన వారిలో బీజేపీ నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు, భాస్కర్ల వీరంరాజు, ఈవీ రమేష్, పుల్లారావు, ఆనంగి నరసింహారావు, పానుగంటి కృష్ణ, వెంకట్రామిరెడ్డి, రెడ్డి వినయ్, జాలా అప్పారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు ఆహ్వానం



ఉత్సవాల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బేతుపల్లి గ్రామంలో ఏప్రిల్ 12న నిర్వహించే అంకమ్మతల్లి తిరునాళ్ల ఉత్సవాలకు రావాలని కోరుతూ.. ఆలయ కమిటీ సభ్యులు, బేతుపల్లి గ్రామ పెద్దలు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆహ్వానించారు. ఆదివారం మంత్రి స్వగ్రామమైన దమ్మపేట మండలం గండులపల్లిలో ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని కలిసి అంకమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవ బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చల్లగుళ్ల లోకేశ్వరరావు, అజయ్‌బాబు, కొప్పుల వేణు, కొప్పుల శ్రీను పాల్గొన్నారు.

గురుకుల ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



ఎన్. హిమామ్స్

ఏన్కూరు: ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల పాఠశాలల ఐదో తరగతి ప్రవేశ పరీక్షల్లో స్థానిక ఉషోదయ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మొత్తం 63మంది విద్యార్థులకు గాను 59మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల ఎన్.హిమామ్స్ ఉమ్మడి జిల్లా ర్యాంక్ సాధించాడు. అశ్విత బాలికల విభాగం నుంచి జిల్లాలో 3వ స్థానం సాధించాడు. దీంతో విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కడియాల రాధిక, సత్యం, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు, ఏఓ నర్సింహారావు అభినందించారు.

నూరుశాతం ఫలితాలు..



వడ్డే గుణవర్షిత

మండలంలోని తూతకలింగన్నపేట విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించారు. 16మంది విద్యార్థులకు 16మంది ఉత్తీర్ణత సాధించారు. వడ్డే గుణవర్షిత విద్యార్థిని బాలికల విభాగంలో జిల్లా టాపర్‌గా నిలిచింది. టీఎల్‌పేటకు చెందిన జుజ్జూరి కృష్ణమాచారి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

ఘనంగా షడ్రుచుల ఉగాది

షడ్రుచుల సమ్మిళిత విశ్వావసు నామ ఉగాది వేడుకలను సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల్లోని ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేకువజామునే తలస్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి ఇంటిముంగిట మామిడితోరణాలు కట్టి ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పచ్చడిని దేవడికి నివేదించి స్వీకరించారు. రైతులు ఆవులు, వ్యవసాయ పనిముట్లను అలంకరించుకుని వ్యవసాయపనులకు శ్రీకారం చుట్టారు. ఆలయాల్లో పండితులు పంచాంగ శ్రవణం వినిపించి ఉగాది విశిష్టతను వివరించారు. పలు గ్రామాల్లో ముత్యాలమ్మ తల్లికి, బొడ్రాయికి ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు ఎండ్లబండ్లకు ప్రభలు కట్టి ఊరేగించారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కుటుంబ సభ్యులు



ఎర్రుపాలెం: వేపపువ్వు ప్రసాదం పంపిణీ చేస్తున్న అర్చకుడు



సత్తుపల్లి: రామాలయంలో పంచాంగశ్రవణం చేస్తున్న వేద పండితుడు



తల్లాడ: మల్లవరంలో ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద పూజలు చేస్తున్న మహిళలు



వైరారూరల్: కొండకొడిమ రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



వైరా: ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



సత్తుపల్లిటౌన్: ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న దృశ్యం



కొణిజర్ల: రామాలయంలో పంచాంగం వినిపిస్తున్న పూజారి



ఏన్కూరు: నాచారం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో..



బోనకల్: బొడ్రాయి వద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



కారేపల్లిలో బ్రహ్మంగారి గుడిలో..



ఎర్రుపాలెం: జమలాపురంలో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకులు



చింతకాని: శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో..

ముస్లింలకు అండగా కాంగ్రెస్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఏన్కూరు: ముస్లింలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక ఠాగూర్ కల్యాణ మండపంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా హిందువులు, ముస్లింలు కలసి మెలసి ఉండాలన్నారు. ఈ విందులో మండలంలోని 500మంది ముస్లింలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరావు, స్వర్ణ నరేందర్, భూక్యా లాలు, నల్లమల శివకుమార్, బాబులాల్, మజీద్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

లచ్చగూడెం గ్రామంలో..



లచ్చగూడెం ఇఫ్తార్ విందులో..

చింతకాని: మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో ముస్లిం సోదరులకు మధిర ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు ఆదివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని తెలిపారు. గత పదేళ్ల నుంచి గ్రామానికి చెందిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ సదర్భంగా గోవిందరావును ముస్లిం మత పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ కిరణ్

సత్తుపల్లిటౌన్: స్థానిక పోస్టాఫీస్ సెంటర్‌లో సాయి మణికంఠ కమిటీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ టి.కిరణ్ ఆదివారం ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతిఏటా చలివేంద్రాన్ని నిర్వహిస్తున్న కమిటీని అభినందించారు. కార్యక్రమంలో సాయిమణికంఠ సభ్యులు పాల్గొన్నారు.

రంగంబంజరలో..



తల్లాడ: మండలంలోని రంగంబంజర గ్రామస్తులు, యూత్ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఉగాది పండుగ సందర్భంగా గ్రామ పెద్దల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు యువకులు తెలిపారు. కార్యక్రమంలో రాజేష్, అంజిరెడ్డి, లచ్చిరెడ్డి, దశరథ్ నాయక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా బతుకమ్మ చీరలు



కొణిజర్ల తహసీల్‌లో మట్టి కొట్టుకుపోతున్న బతుకమ్మ చీరలు

కొణిజర్ల: రెండేళ్ల క్రితం బీఆర్‌ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరలు మహిళలకు అందజేయకుండా తహసీల్‌లోనే ఉంచడంతో అవి నిరుపయోగంగా బస్తాల్లో మట్టి కొట్టుకు పోతున్నాయి. 2023లో దసరా పర్వదినం సందర్భంగా ప్రభుత్వం అందించిన చీరలను ఆయా రేషన్ డీలర్లు ప్రతీ రోజు కొంతమంది మహిళలకు అందిస్తున్న క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పంపిణీ నిలిపివేశారు. దీంతో సదరు చీరలను తహసీల్‌కు తరలించి రేకుల షెడ్డులో ఉంచారు. అవి అక్కడే మట్టి కొట్టుకుపోతున్నాయి.

పీజీ మెడిసిన్‌లో తనూజ ప్రతిభ



డాక్టర్ తనూజ

మధిర: మధిర పట్టణానికి చెందిన డాక్టర్ కటకం తనూజ మెడిసిన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (రెసిడెన్సి)లో ఉత్తమ ప్రతిభ చాటింది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ క్యాపిటల్ రీజియన్ హెల్త్ కళాశాలలో ఫ్యామిలీ మెడిసిన్ సీటు సాధించారు. ఈ బ్రాంచ్‌లో కేవలం నాలుగు సీట్లు ఉండగా మూడు సీట్లు స్థానికులకు కేటాయించారు. మిగిలిన ఒక సీటు కోసం సుమారు 1100మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 110 మందిని నిర్వహించిన ఇంటర్వ్యూలో డాక్టర్ తనూజ ఎంపికైంది. దీంతో మధిర ప్రాంతవాసులు ఆమెకు అభినందనలు తెలిపారు. తనూజ తండ్రి రామకృష్ణారావు (రాంబాబు) మధిరలోని పురుగు మందులు, ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్నారు.

భద్రాచలానికి కాలినడకన రామభక్తులు



కల్లూరురూరల్: మండలంలోని పేరువంచ గ్రామానికి చెందిన యాదవ భక్తబృందం ఆదివారం కాలినడకన భద్రాచలానికి బయలుదేరారు. పేరువంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కీసర మోహన్‌రెడ్డి, నిర్మల దంపతులు రామభక్త బృందానికి బురుగూడెం ముత్యాలమ్మ దేవాలయం వద్ద భోజనం, సీతల పానీయాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు పరిమి జె.గోపాలరావు, కోట బన్నీ, కొండపల్లి మురళీ, ఆవుల తిరుపతిరావు, బడుగు వెంకటేశ్వరరావు, పాశం శ్రీనివాసరావు, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ సందడి..

కొనుగోళ్లతో మార్కెట్ రద్దీ



గాజులు కొనుగోలు చేస్తున్న ముస్లిం మహిళలు

సత్తుపల్లిటౌన్: నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలకు ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ పర్వదినం జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. రంజాన్ పండుగ కోసం నూతన వస్త్రాలు, అత్తరు, సేమియాలు, కిరణా, ఇతర సామగ్రిని కొనుగోళ్లతో మార్కెట్ రద్దీగా మారింది. మహిళలు, చిన్నారులు మెహిందీలు పెట్టుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది.

పాలాభిషేకం..

ఏన్కూరు: మండలంంలో సీతారామ లింక్‌కెనాల్ విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. మండలంలోని హిమామ్‌నగర్‌లో రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్సింహారావు, శ్రీహరి, రానాసింగ్, రాంబాబు, నాగేశ్వరరావు, దేవసాయం, శ్రీనివాసరావు, చందర్, శ్రీకాంత్, వసంతరావు, నవీన్ పాల్గొన్నారు.



సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

సీఎస్‌సీ సేవలను వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఆంజనేయులు

చింతకాని: డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సీఎస్‌సీ నిర్వాహకుడు మరీదు ఆంజనేయులు తెలిపారు. మండలంలోని నాగులవంచ గ్రామంలో సీఎస్‌సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న పౌరసేవల గురించి ఆదివారం అవగాహన కల్పించారు. ఆధార్ సేవలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సేవలను ప్రజలకు అందజేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపి, గ్రామపెద్దలు శాంతయ్య, ఖాసీం, కోటేశ్వరరావు, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల పాదయాత్ర



పాదయాత్ర నిర్వహిస్తున్న క్రైస్తవులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని ఆర్‌సీఎం చర్చి సంఘస్తులు ఆదివారం సత్తుపల్లి నుంచి పశ్చిమ గోదావరిజిల్లా అల్లిపల్లిలోని దేవాలయానికి క్రైస్తవులు పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. గుడ్‌ఫ్రైడేకు 40 రోజులు ముందు నుంచి ఉపవాస దీక్షలు పాటిస్తూ క్రీస్తు కీర్తనలు ఆలపిస్తూ పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పాదర్ సతీష్, జ్యానెస్, బి.వెంకట్, ఆనంద్, ప్రకాష్, సురేష్, కృష్ణయ్య, రామకృష్ణారెడ్డి, శ్రీరాం, డేవిడ్ పాల్గొన్నారు.

విరిగిపడితే ప్రమాదమే!



మధిర నుంచి ఎర్రుపాలెం వెళ్లే రహదారిలో ప్రమాదకరంగా ఉన్న ఎండిపోయిన చెట్లు



మధిర: పలు ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న కొన్ని చెట్లు ఎండిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డుకు అనుకొని ఉన్న ఎండిన చెట్ల కొమ్మలు ఎప్పుడు విరిగి పడతాయోనని రోడ్లపై రాకపోకలు సాగించే ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా మధిర నుంచి ఎర్రుపాలెం, మాటూరు, వైరా వెళ్లే ప్రధాన రహదారుల పక్కన ఈ పరిస్థితి నెలకొంది. అదేవిధంగా ఖమ్మం నుంచి వైరా, తల్లాడ, సత్తుపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి వెంట కూడా ఎండిపోయిన చెట్లు దర్శనమిస్తున్నాయి. భూమిలో ఉన్న చెట్ల వేర్లను (మొదళ్ల) పురుగు ఆశించడం వల్ల చెట్లు ఎండిపోతున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. కొన్నిచోట్ల భారీ వృక్షాలు సైతం ఎండిపోయాయి. ఎండిపోయిన కొన్ని చెట్లు వానాకాలంలో కూడా చిగురించలేదు. గత రెండు మూడు సంవత్సరాలుగా చెట్లు ఎండిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డుకు అనుకొని ఉండటంవల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ ప్రయాణిస్తున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు ఈ రహదారులపై రాకపోకలు సాగిస్తూ వాటిని చూస్తున్నారే కానీ సమస్య పరిష్కారానికి కృషి చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎటువంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి ఎండిన చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.